


## బ్రహ్మోత్సవాలకు
# సకల దేవతలకు ఆహ్వానం

**కల్యాణ వెంకన్న ఆలయంలో ధ్వజారోహణం**
**టిటిడి జెఈఓ వీరబ్రహ్మం**



చంద్రగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: ఆలయ అర్చకులు ఆగమోక్తంగా సకలదేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణం కార్యక్రమంతో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు టిటిడి జెఈఓ వీరబ్రహ్మం తెలిపారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం ఆయన ధ్వజారోహణం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.40 నుండి 9 గంటల మధ్యన మీన లగ్నములో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణలతో ముస్తాబు చేసినట్లు తెలిపారు. మార్చి 4న గరుడ వాహనసేవ, 5న స్వర్ణరథం, 7న రథోత్సవం, 8న చక్రస్నానం పర్వదినాలలో భక్తుల రాకకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహించనున్నట్లు వెళ్ళడించారు. భక్తులకు అవసరమైన తిరుమల శ్రీవారి లడ్లు అందుబాటులో వుంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ పిఆర్ఓ, ఆలయ ప్రత్యేక అధికారి రవి, స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్స్ తేనెపల్లి వెంకటస్వామి, నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**-సమాజశ్రేయస్సు, వంశాభివృద్ధి : ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు**

సమాజశ్రేయస్సు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహపడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు అన్నారు. ధ్వజారోహణంలో భాగంగా విస్వక్సేన ఆరాధన, వాస్తు హోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ట, రక్షా బంధనం గావించినట్లు తెలిపారు. వైఖానస ఆగమోక్తంగా గరుత్మంతుడిని నూతన వస్త్రంపై లిఖించి ప్రత్యేక పూజలతో ధ్వజస్థంభంపై ప్రతిష్టించడం జరిగిందన్నారు. అనేక పుణ్యదానాల ఫలితాలు ఒక్క గరుడారోహణంతో లభించే పుణ్యఫలాలకు సాటిరాదని పురాణాలు వెళ్ళడిస్తున్నాయి. అదేవిధంగా 18 గణాల ముక్కోటి దేవతలను అఖిలాండకోటి బ్రహ్మండనాయకుడి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమే ధ్వజారోహణ ఘట్టం ముఖ్యలక్ష్యమని అన్నారు.

## పెద్దశేష వాహనంపై శ్రీనివాసుడు

**మిరుమిట్లుగొలిపిన దేవదేవుడు**



చంద్రగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో గురువారం రాత్రి శ్రీనివాసుడు పెద్దశేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దేవదేవుడు పెద్దశేష వాహనంపై విహరిస్తూ భక్తజనుల గోవింద నామస్మరణల నడుమ సర్వాంతర్యామియై లోకరక్షకుడుగా ప్రజల ఈతి బాధలను తొలగించి మోక్షమార్గం ప్రసాదిస్తూ తిరుమాడవీధులలో ఊరేగారు. వాహనసేవలో గజ, అశదళ, నంధీ సమేత కోలాటాల కోలాహలం నడుమ భక్తులు గోవిందనామస్మరణలతో శ్రీనివాసుడిని దర్శించుకున్నారు.

## కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



తిరుపతి, ఫిబ్రవరి 29ప్రభాతవార్త: కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారు మూషిక వాహనంపై ఆలయ మాఢ వీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సూపరింటెండంట్ భూపతి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి, 9 మందికి గాయాలు



రోడ్డుకు అడ్డుగా పడిపోయిన వరికోత యంత్రాన్ని జెసిబి సహాయంతో తొలగిస్తున్న దృశ్యం



దెబ్బతిన్న బొలోరో వాహనం



ప్రమాదంలో దెబ్బతిన్న లారీ

ఓజిలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త మండల పరిధిలోని రాచపాలెం రోడ్డు వద్ద జాతీయ రహదారిపై వరికోత యంత్రాన్ని తరలిస్తున్నలారీ, బొలోరావ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, తొమ్మిదిమందికి గాయాలయ్యాయి. గురువారం ఉదయం వరికోత యంత్రాన్ని లారీలో నాయుడుపేట వైపు నుంచి నెల్లూరు వైపు తరలిస్తుండగా డ్రైవర్ నిద్రమత్తులో వాహనాన్ని డివైడర్ వైపు ఎక్కించాడు. దాంతో అదుపుతప్పి బొలోరా వాహనాన్నిఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న వినోద్ అనే వ్యక్తి మృతి చెందగా, తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండట ంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఓజిలి ఎస్ఐ రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రుల వివరాలు సేకరించి వారి బంధువులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో వెంకటరమణమ్మ, వెంకటేశ్వర్లు, రమణమ్మ, శివకుమార్, సులోచన, భాగ్యమ్మలు వున్నారు. బతుకుదెరువు కోసం నెల్లూరు నుంచి క్యాట రింగ్‌లో పనిచేస్తూ నాయుడుపేటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో భోజనం సర ఫరా చేసేందుకు వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయసాధన సభ పేరుతో తిరుపతిలో
# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**ప్రత్యేక హోదాకోసం పోరాడుదాం...సాదిద్దాం...నెరవేరుద్దాం**



తిరుపతి, ఫిబ్రవరి 29ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదానిస్తామని ప్రధాని మోదీ వెంకన్న సాక్షిగా తిరుపతిలో హామీ ఇచ్చిన ఎస్వీయూ మైదానంలో కాంగ్రెస్‌పార్టీ "న్యాయసాధనసభ" పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. శుక్రవారం సాయంత్రం 4గంటలకు ప్రారంభంకానున్న ఈ బహిరంగ సభ నుండి "ప్రత్యేక హోదాకోసం పోరాడుదాం...సాదిద్దాం...నెరవేరుద్దాం"అనే నినాదంతో కాంగ్రెస్‌పార్టీ పిసిసి అధినేత్రి వైఎస్ షర్మిల సమరశంఖం పూరించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టిన ఆమె తొలివిడతగా తిరుపతిలో గతనెలలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి సమావేశమయ్యారు. తిరుపతిలో మోదీ హామీ ఇచ్చి మాటతప్పిన చోటు నుండే సార్వత్రిక ఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం ఈ సభకు న్యాయసాధనసభ నామకరణం చేశారు. నాలుగు జిల్లాల నుండి పార్టీ నేతలు, కార్యకర్తలు,ప్రజలు తరలివచ్చేలా కేడర్ సన్నద్ధమైంది. షర్మిల ఇప్పటికే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై, సిఎం జగన్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు తిరుపతిలో జరుగుతున్న సభావేదికను ,ఏర్పాట్లను గురువారం సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగా గౌతమ్, గిడుగురుద్రరాజు, తులసీరెడ్డి, డాక్టర్ చింతా మోహన్, గౌడపేరచిట్టిబాబు, యార్లపల్లి గోపీ.చిత్తూరు శంకర్, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. సభావేదిక మొత్తం ఏర్పాటుచేసిన స్వాగత ప్లెక్సీలు ఆకట్టుకునేలా ఉన్నాయి. నేటి న్యాయసాధనసభకు ఏఐసిసి కీలక నాయకులు సచిన్‌పైలెట్, డాక్టర్ కెవిపి రామచంద్రరావు, రఘువీరారెడ్డి, కొప్పులరాజు, మునియప్పన్, సాకే శైలజానాథ్, తులసీరెడ్డి తదితరులు పాల్గొంటున్నారు.



పల్స్‌పోలియోపోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సగిలి షన్మోహన్.



శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా క్యూలైన్లను పరిశీలిస్తున్న ఎస్పి

# సర్వ పాపహరణం లక్షకుంకుమార్చనం

**-కన్నుల పండుగలా పుష్పాలంకరణ**



బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త అమ్మవారికి ప్రీతిపాత్రమైన లక్షకుంకుమార్చనలో పాల్గొంటే సర్వపాపాలు తొలుగుతాయని వేదపండితులు అన్నారు. శక్తిక్షేత్రం బోయకొండపై గురువారం రెండవరోజున లక్షకుంకుమార్చనను 50మంది దంపతుల నడుమ జరిగింది. ప్రధాన ఆలయాల్లోనిఅమ్మవార్లకు నిర్వహించినపుష్పాలంకరణ భక్తులను ముగ్ధ లను చేసింది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, పుష్పాలంకరణ చేశారు. ఆవరణంలో ఉత్సవ విగ్రహాన్ని వుంచి ఎదురుగాదంపతుల సమక్షంలోవేదపండితులు లక్షకుంకుమార్చన చేయించారు. ఉభయదారుల ఆధ్వర్యంలో నిర్వహించిన హోమాది కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆలయ ఛైర్మన్‌నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యులు పవన్‌రాయల్, రాజేష్, అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పక్కా నిర్వహణకు ఏర్పాట్లు

## - కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: మార్చి 1 నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలు పక్కా నిర్వ హణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టామని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుండి ప్రారంభం కానుండగా ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 2 నుండిప్రారంభంకానున్నాయన్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 28,225 మంది జనరల్, 4,532 మంది ఒకేషనల్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. మొత్తం 32,757 మంది పరీక్షలకు హాజరుకానుండగా ఇందులో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ పరీక్షలకు 15,905 మంది ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియేట్ పరీక్ష లకు 16,852 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు జరుగుతాయని, విద్యా ర్థులను పరీక్షల కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుండి అనుమతించడం జరుగుతుందన్నారు. 9గంటలతరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా విద్యార్థు లకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోస్తును ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పోలీసుబందోబస్తుతో ప్రశ్నాపత్రాల తరలింపు జరుగాలని, ఇన్విజిలేటర్లతో సహా విద్యార్థులుఎవ్వరు ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా హాలులోకి తీసుకెళ్ళ రాదని స్పష్టం చేశారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ అధికారులు విస్తృత ఏర్పాటు చేపట్టాలని, ఎండల తీవ్రత ఎక్కువగా వుండటంతో పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచుకోవాలన్నారు.

## చింతపండు వ్యాపారులకు
# ప్రభుత్వం అండ : మంత్రి పెద్దిరెడ్డి



పుంగనూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : రాష్ట్రంలోనే చింతపండు ఎగుమతికి పేరెన్నిక గల పుంగనూరులో చింతపండు వ్యాపారస్తులకు ప్రభుత ్వం అండగా ఉంటుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన చిత్తూరురోడ్డులోని ఎస్ఎస్‌బి కోల్డ్‌స్టోరేజిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చింతపండు వ్యాపారులను గత తెలుగుదేశం ప్రభుత్వం టాక్సులు వేసి,తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇపుడు చింతపండు వ్యాపారులకు టాక్స్‌లేకుండా చేయడానికి ఎంపి మిథున్‌రెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డితో సంప్రదించగా, ఆయన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌కు ప్రతిపాదనలు పంపారన్నారు. దీంతో కేంద్రం సకాలంలో స్పందించి చింతపండుకు పన్నులేకుండా చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపి రెడ్డెప్ప,స్టోరేజి యజమానులు డాక్టర్ శరణ్,హరిప్రసాద్,ఎంపిపి భాస్కరరెడ్డి,జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్,మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,వక్స్‌బోర్డు ఛైర్మన్ అమ్ము పాల్గొన్నారు.

## 7.82 కోట్ల బడ్జెట్‌లో
# ద్రవిడ తాత్కాలిక ఉద్యోగులకు మొండిచేయి !

**ఆ నిధుల్లో జీతాలు ఇవ్వమని స్పష్టం.. నేడు ద్రవిడ వర్సిటీ బంద్‌కు పిలుపు !!**



కుప్పం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగుల ఆకలి కేకలు ఆగలేదు. దీంతో మరోమారు ఆందోళన బాట పట్టేందుకు ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులు సన్నద్ధమవుతున్నారు. దాదాపు ఏడు నెలలుగా వేతనాలు అందక తాత్కాలిక ఉద్యోగులు అవస్థలు పడుతున్నట్లు వాపోయారు. గత పదిహేను రోజులుగా వేతనాల కోసం కోసం భోజన విరామ సమయాల్లో నిరసనలు తెలిపినా వర్సిటీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇంతకాలం వర్సిటీకి ప్రభుత్వం నుంచి వచ్చే అదనపు బడ్జెట్‌లో జీతాలు సర్దుబాటు చేస్తామని వర్సిటీ ఉన్నతాధికారులు పేర్కొన్నారన్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం 7.82కోట్ల మేర అదనపు నిధులు వర్సిటీకి మంజూరు చేసిందని అయితే ఇప్పుడు ఉన్నతాధికారులు మాట మార్చుతున్నారని వాపోయారు. ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతి వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులను చర్చలకు పిలిచారని అయితే ప్రస్తుతం వర్సిటీకి కేటాయించిన బడ్జెట్‌లో కేవలం రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తామని పేర్కొన్నట్లు తెలిసింది. దీంతో శుక్రవారం ద్రవిడ వర్సిటీ బంద్ చేపట్టేందుకు వర్సిటీ తాత్కాలిక ఉదో ్యగులు కార్యాచరణ ప్రకటించారు.

**ఆ శాఖ ఉద్యోగులకు సర్దుబాటు చేసేందుకేనా..?**

ద్రవిడ వర్సిటీలో పనిచేస్తున్న తా త్కాలిక ఉద్యోగులకు గతంలో ప్రభు త్వం నుంచి వచ్చిన బడ్జెట్‌లోనే వేత నాలు చెల్లించేవారు. అయితే ఇప్పుడు వర్సిటీ ఉన్నతాధికారులు బడ్జెట్ నుంచి తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు చెల్లించమని స్పష్టంచేశారని తెలిసింది. కాగా వర్సిటీలోని ఓ శాఖలో పనిచేసే ఉద్యోగులకు గతంలో రావాల్సి న బకాయిలను సర్దుబాటు చేసేందుకే ఇప్పుడు తాత్కాలిక ఉద్యోగులకు బడ్జెట్‌లో వేతనాలు చెల్లించడం లేదని విశ్వసనీయంగా తెలిసింది.

# 'శవ'పంచాయతీ

**వ్యాసాశ్రమ భక్తురాలు అనారోగ్యంతో మృతి**
**వైద్య ఖర్చులు చెల్లిస్తేనే శవం అప్పగిస్తామని యాజమాన్యం పేచీ**
**పోలీసులకు ఫిర్యాదు**



మృతురాలిని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

ఏర్పేడు,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త మండల కేంద్రమైన ఏర్పేడు సమీపంలో ఉన్న వ్యాసాశ్రమంలో భక్తురాలు మృతి చెందిన సంఘటన గురువారం ఆశ్రమంలో చోటు చేసుకుంది. వ్యాసాశ్రమ భక్తులు, ఆశ్రమ కోశాధికారి మన్యం అమరనాథరెడ్డి సమాచారం మేరకు ఈస్టు గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంకు చెందిన మందన లతమ్మ(72) ఈనెల 16న గురుపూజోత్సవాల నిమిత్తం ఆశ్రమానికి వచ్చింది. వృద్ధాశ్రమంలోని వృద్ధులతో పాటు గదిలో ఉంటోంది. అమె 17న వాష్ రూమ్‌లో హైబిపి కారణంగా కళ్ళు తిరుగుతున్నాయని తనతో వెళ్లిన రమాదేవికి చెప్పగా ఆమెను గదిలో పడుకో బెట్టి వ్యాసాశ్రమ సిబ్బంది చికిత్స నిమిత్తం నారాయణాద్రి హాస్పిటల్‌లో చేర్పించి మరలా మెరుగైన వైద్యం కోసం అమర హాస్పిటల్‌లో చేర్పించారు. ఐతే అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆశ్రమ యాజమాన్యం వారి బంధివులకు సమాచారం అందించారు. మృతురాలికి పిల్లలు లేరు. ఆమెకు ముగ్గురు చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. ఆమె చాలా కాలంగా వ్యాసాశ్రమ భక్తురాలు వ్యాసాశ్రమంలో ఉత్సవాలు నిర్వహించే సమయాల్లో ఆశ్రమానికి వస్తుండేదని ఆశ్రమ యాజమాన్యం భక్తులు తెలిపారు. ఐతే మృతురాలికి ఆశ్రమ సాంప్రదాయాలతో దహన సంస్కారాలకు ఏర్పాటు చేస్తుండగా బంధువులు మృతురాలిని అప్పగించాలని ఆశ్రమ యాజమాన్యాన్ని కోరారు. మృతురాలికి వైద్యం ఖర్చులు రూ. 7లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని వాటిని చెల్లించి తీసుకెళ్ళాలని ఆశ్రమ అధికారులు కోరడంతో వారి బంధువులు చెల్లించేందుకు నిరాకరించారు. మృతురాలి చెల్లెలకి అల్లుడు పురందర్ మాట్లాడుతూ మృతురాలికి జంగారెడ్డి గూడెంలో రెండు పెద్ద భవంతులు ఉన్నాయి, ఇటీవల ఒక ప్లాట్‌ని వేరే వ్యక్తులకు విక్రయించి రూ. 5లక్షలు ఆమె వెంట తీసుకొని ఆశ్రమానికి వచ్చిందని, ఆమె మెడలో రెండు పేట ఉండే పెద్ద బంగారు చైను, నాలుగు బంగారు ఉంగరాలు, చెవులకు బంగారు కమ్మలు, రెండు చేతులకు బంగారు గాజులు ఉన్నాయన్నారు. ఆమెకు చెందిన ఇంటి తాళాలు కూడా ఆమె వద్దనే ఉన్నాయని, వాటిని మాకు అప్పగించక పోగా డబ్బులు చెల్లించి తీసుకెళ్లాలని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత శవాన్ని అప్పగించినట్లు మృతురాలి బందువులు పేర్కొన్నారు. ఈవిషయమై పోలీసులను వివరణ కోరగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జిలాని తెలిపారు.




## మహిళలకు అండగా నిలిచేది చంద్రబాబే : మునిరత్నం

శాంతిపురం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలిచేది చంద్రబాబునాయుడేనని తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్‌మునిరత్నం పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో కుటుంబ సాధికార సారధులుగా ఎన్నికైన వారికి సూపర్ సిక్స్ పథకాలపై శిక్షణ కల్పించారు .కుప్పంలో ఈసారి లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కష్టపడి పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు చంద్ర, ప్రతాప్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలుఅరుణ,నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయ, శ్యామలమ్మ, రూప, పుష్ప, శకు ంతల, పొలారాణి, వేదవతి, రమేష్ పాల్గొన్నారు.

## అటు గ్రామ వికాససభలు.. ఇటు ఇంటింటి ప్రచారం

రామకుప్పం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని విజలాపురంలో తెదేపా నేతలు గ్రామ వికాససభ నిర్వహించారు. అలాగే మండలంలోని బళ్ల గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మైనార్టీ నేతలుకరపత్రాలు పంచారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చేఎన్నికల్లో కుప్పంనుంచి చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా పరిశీలకుడు ఖాదర్‌బాషా, మండల పార్టీఅధ్యక్షుడుఆనందరెడ్డి, నేతలు మునస్వామి, నరసింహులు, ఆంజనే యరెడ్డి,రామూర్తి,శ్రీనివాసులురెడ్డి,రామలింగారెడ్డి,చలపతి,విశ్వనాథ్,వెంకటాచలం,వెంకటరమణ,ఆదిల్,సురేష్, సర్దార్,మురుగేష్,ఎర్రన్న, రఫీ పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో మానవ హక్కుల కమిషన్

కాణిపాకం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



రాష్ట్ర మానవ హర్కుల కమీషన్ జ్యుడీషియల్ మెంబర్ సుంకబమణ్యం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి. అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి సుబ్రమణ్యం సేవలు మరువలేనివి

కుప్పంరూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



కుప్పంరెస్కోఎండిగా సుబ్రమణ్యం సేవలుమరువలేనివని రెస్కోఛైర్మన్ సెంధిల్‌కు మార్ పేర్కొన్నారు. గురువారం రెస్కో ఎండి పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. రెస్కో అభివృద్ధికి ఎండి సుబ్రమణ్యం తనవంతు కృషి చేశారన్నారు. రెస్కోలో సుదీర్ఘకాలంపాటు ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు.ఎండి సుబ్రమణ్యం మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనను పలువురు ఘనంగా సత్కరించారు.

## రైతు భరోసా .. పేదలకు బియ్యం



### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలి..! బిజెపి జిల్లా కార్యదర్శి కె.వెంకటముని

చంద్రగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం చెల్లించవలసిన రైతు భరోసా రూ.2 వేలు రైతుల అవసరాల నిమిత్తం చెల్లించినందున రాష్ట్ర ప్రభుత్వం అందించవలసిన రైతు భరోసాను వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా కార్యదర్శి కె.వెంకటముని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కినప్పటికీ రైతు భరోసా రైతు ఖాతాలలో జమకావడం లేదని, కేంద్రం విడుదల చేసిన నగదు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పుకోవడం ఏంటని దుయ్యబట్టారు. అదేవిధంగా పేదలకు కేంద్రం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నదనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం నిలిపివేసిందంటూ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## హెచ్ఐవి నివారణకు ముందు జాగ్రత్తలే మేలు

సదుం,రొంపిచెర్ల ఫిబ్రవరి29పభాతవార్త



ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్ఐవీ ఎయిడ్స్ లాంటి వ్యాధుల నివారణకుముందు జాగ్రత్తలే మేలని చిత్తూరు జిల్లాఎయిడ్స్ నియంత్రణ సంస్థ కళాబృందం సభ్యు డు నాగరాజు అన్నారు. గురువారం సదుం, రొంపిచెర్ల బస్టాండులలో ఎయిడ్స్ నివారణపైకళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా పద్యాలు,పాటలు, గద్యం రూపంలోపలువిషయాలను వివరించారు.వ్యాధిసోకిన పది సంవత్సరాల తర్వాత బయటపడు తుందన్నారు.కార్యక్రమంలోకళాబృందంసభ్యులు గీతాంజలి, మునిరత్నం,మల్లికార్జున, చైల్డ్‌ఫండ్ ఇండియా సంస్థకు చెందిన దివ్య,రాజేశ్వరి, గణేష్, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఘనత... వాలంటీర్ల వ్యవస్థ

### ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి



పుంగనూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

దేశచరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం రాష్ట్రంలో ఏర్పడిన వాలంటీర్ల వ్యవస్థ అని ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి ప్రశంసించారు.గురువారం మండలపరిషత్తు కార్యాలయంలో వాలంటీర్ల అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆరుమంది వాలంటీర్లను సేవామిత్ర,సేవారత్న,సేవావజ్ర అవా ర్డులతో సత్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమరనా ధరెడ్డి,ఆర్టీసి మజ్దూర్‌యూనియన్ ఛైర్మన్ జయరారెడ్డి,వైస్ ఎంపిపి రమణ,ప్రభా కర్‌నాయక్, ఎంపిడిఓ మునిరెడ్డి,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం : రూ.40వేలునష్టం

పుంగనూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :



మండలంలోని భీమగానిపల్లివద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో రూ.40వేల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బ రాజు తెలిపారు. గురువారం మధ్యాహ్నం భీమగానిపల్లి సమీపంలో సురేంద్రకు చెందిన నీలగిరితోటలో మంటలు వ్యాపి ంచాయి. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పొగత్రాగి ముక్కలు ఆర్పివేయకుండా వెళ్ళినందున మంటలు వ్యాపి ంచిందన్నారు. సమాచారం అందడంతో సకాలంలోఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు లోనికి తీసుకువచ్చారు.ఈప్రమాదంలో సరేంద్రకు చెందిన టివిఎస్ స్కూటీ పాక్షికంగా దగ్దమై రూ.40వేలవరకు నష్టంవాటిల్లిందని వివరించారు.

## అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ సేవలు మరువలేనివి

చిత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



చిత్తూరు నగర కార్పొరేషన్ పరిధిలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ చేసిన సేవలు మరచిపోలేనివని కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ పదవి విరమణ సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ అముద మాట్లాడుతూ నగర పాలక సంస్థలో 38 సంవత్సరాలసుదీర్ఘకాలం విధులు నిర్వహించడం సాధారణ విషయం కాద న్నారు.కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, సిఎంఎం గోపి, ఆర్ఓ గోపాలకృష్ణవర్మ, ఎంఇ గోమతి, ఎసిపి రామకృష్ణుడు, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, కార్పొరేటర్లు, ఇతరశాఖల అధికారులు, తిరుపతి కార్పొరేషన్ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ దంపతులను గజమాల, శాలువతో సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సమన్వయంతో ఎన్నికల విధులు - డి.ఆర్.ఓ

చిత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలనుఅధికారులు సమన్వయంతో జయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పిలుపునిచ్చారు. డిఆర్‌డిఏ సమావేశభవనంలో గురువారం స్పెషల్ డిప్యుటీ కల్టెర్ శివయ్యతో కలిసి ఎన్ని కల్లో నిర్వహించాల్సిన బాధ్యతలపై నోడల్‌ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు 16 టీమ్స్ ఏర్పాటు చేసినట్టు ఇకపై ప్రతి రోజు మధ్యాహ్నం నుండి నోడల్ ఆఫీ సర్లతో పాటు వారికి కేటాయించిన సహాయక సిబ్బందితో కలిసి ఎన్నికల పనులు చేయాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో 16 నోడల్ ఆఫీసర్స్ టీమ్స్, వారికి కేటాయించిన సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి

చౌడేపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



పదవీ విరమణ అనేది వయసుకే కానీ మనసుకు కాదని పలువురన్నారు. తెలుగు పండితుడు దేవదానం పదవీ విరమణ సందర్భంగా స్థానిక ఉన్నతపాఠశాలలో ఆయనకు సన్మానసభను గురువారం నిర్వహించారు. దేవదానం పాఠశాలకు విద్యాభివృద్ధికి చేసిన సేవలనుకొనియాడి సన్మానించారు. జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపిగాజుల రామ్మూర్తి, బోయకొండ మాజీ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ప్రధానోపాధ్యాయులు నాగరాజురెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మురళి, పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో కవితమ్మ

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి కవితమ్మ దర్శించుకున్నారు. ఛైర్మన్‌నాగరా జరెడ్డి, ఇఓ చంద్ర మౌళిలు ఆమెకు ఆలయమ ర్యాదలతో స్వాగతంపలి కారు. ఆమె లక్ష కుంకుమార్చనలో పాల్గొన్నారు. రాజంపేట, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవీదేవీ సేవలో శ్రీశైలం జగద్గురు

పుదిపట్ల(చౌడేపల్లి), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

పుదిపట్ల వైష్ణవీదేవీ ఆలయాన్ని శ్రీశైలం జగద్గురు, ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాప కుడు ప్రతాప్‌స్వామి సందర్శించారు. ఆయనకు ఆలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, పవిత్ర తీర్థ ప్రసాదా లందించారు. భక్తులు పాల్గొన్నారు.

## మహిళ మృతికి టీడీపీ నాయకుల నివాళి

వెదురుకుప్పం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :



మండలంలోని కురివికుప్పంకు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో మృతి చెంద డంతో టీడీపీ అభ్యర్థి థామస్ తమ్ముడు నిధి, మం డల నాయకులు ఘనంగా నివాళుర్పించారు. కురివికుప్పం దళత వాడకుచెందిన వేణు భార్య అమరావతి అనారోగ్యంతోచిక్సితపొందారు.స్థానిక తెలుగుదేశం నాయకులుకామసానిలోకనాథరెడ్డి,మోహన్ మురళి, రాజారెడ్డి, వరప్రసాద్,నాధమునిరెడ్డి, వరప్రసాద్, శంకర్, రాజేంద్ర, చెల్లయ్య తదితరు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఎన్ఎన్‌కండ్రిగలో మద్యం బాటిళ్ల పట్టివేత

తడ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

మండలపరిధిలోని మాంబట్టుపంచాయతీ పరిధిలోని ఎన్ఎంకండ్రిగలో పోలీ సులు దాడులు చేసి 21 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పి.నర సింహారావుఆధ్వర్యంలో తొప్పానిసుధాకర్‌ను నిందితునిగా గుర్తించారు. సూళ్లూరు పేట వద్దనున్న బ్రాందీషాపుల నుంచి మద్యంబాటిళ్లు తెచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు జరిపినట్లు తెలిపారు.

## మాది విన్నింగ్ టీమ్ : కురుగుండ్ల రామకృష్ణ

వెంకటగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



రాష్ట్రంలో తమపార్టీదివిన్నింగ్‌టీమ్ అని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ అన్నారు.వచ్చే ఎన్నికలలో తమది విన్నింగ్ టీమ్ అని, వైకాపాది చీటింగ్ టీమ్ అని ఆయన అన్నారు.గురువారం తన నివాసంలో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం తాడేపల్లి గూడెంలో తెలుగు దేశం, జనసేన ఆధ్వర్యంలో జరిగిన జెండా బహిరంగ సభ విజయవంతమవడంతో వైసిపి గుండెల్లో రైళ్ళు పరిగెత్తున్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా టిడిపి జనసేన అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయుకులు పులకొల్లు రాజేశ్వరావు,పానుగోటి విశ్వనాథం(మురగ)కెవికె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మస్తాన్ యాదవ్ ఆర్థికసాయం

వెంకటగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండ లాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో మరణించిన వారి కుటుంబాలకు తెలుగు దేశం రాష్ట్రకార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ ఆర్థికంగా ఆదుకున్నారు. వెంకటగిరి మండలంలో మొగళ్ళగుంట గ్రామానికి చెందిన అమృతాల సంజీవయ్య అదేవిధం గా జికేపల్లి కి చెందిన పోలిపాక శ్రీహరి, డక్కిలి మండలంనరసనాయుడుపల్లికిచెంది నపోటేళ్ళశంకరమ్మకుటుంబాలకు ఆర్థిక సహాయంఅందజేశారు. ఆయన వెంట శ్రీనివాసులు, టివిఆర్ ఉన్నారు.

## 9న దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సభ

వెంకటగిరి :ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు మార్చి నెల 9న గుంటురులో జరిగే దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సభను విజయ వంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ నాయుకులు మంగలపూరి సురేష్ మాదిగ అన్నారు.దివ్యాంగుల హక్కుల కోసం జరిగే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించాలి

గూడూరు రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా జరగని అభివృద్ధి ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోనే సాధ్యమైందనిబిజెపినాయకులు బాలకృష్ణ నాయుడు అన్నారు. గురువారం ప్రజాపోరుయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ బిజెపి నాయకుడు దువ్వూరు గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుపనబాక కోటేశ్వరరావు, ప్రజాపోరుయాత్ర అసెంబ్లీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు భైరప్ప,అసెంబ్లీ కోకన్వీనర్ కె.నరేంద్ర, టౌన్ ఉపాధ్యక్షులు ఐ.సురేష్‌బాబు,జీవీనాయుడు,బల్లిప్రభాకర్,టౌన్ ప్రధాన కార్యదర్శి ఈరుబోయిన వెంకటేష్ యాదవ్, ప్రజాపోరుయాత్ర కోకన్వీనర్ గాలి ప్రకాష్‌నాయుడు, టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేమా బాలమణి, కె.భార్గవ్, జానకిరామ్‌పేట బూత్ అధ్యక్షులు వాసునాయుడుపాల్గొన్నారు.

## పాఠశాలలో నాగుపాము హల్‌చల్

కోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

కోట మండలం ఉత్తమనెల్లూరు పంచాయతీ పరిధిలోని తాటిగుంట ప్రాథమిక పాఠశాలలో గురువారం ఓ నాగుపాము హల్‌చల్ చేసింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.హెచ్ఎం సుజాత గ్రామస్తుల సహకారంతో ఆ నాగుపామును పాఠశాలను అతికష్టంమీద బయటకు పంపించారు.

## కోటకు రూ.5.38 కోట్లు ఆసరా నిధులు మంజూరు

కోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

కోట మండలానికి వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత 5 కోట్ల 38 లక్షలరూపాయలు మంజూరైనట్లుఎపిఎంరత్నయ్య తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 686 సంఘాలకు గాను 6,778 మంది సభ్యులకు ఈనిధులు వారి వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ వుంటుందని రత్నయ్య తెలిపారు.

## పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

కోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

మండలంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళకు గురవుతున్నారు. గత వారంరోజుల క్రితం మేజర్ పంచాయతీ కోటలో ఐదారు దుకాణాల్లో దొంగలు జొరబడి దొరికినంత దోచుకెళ్లారు. ఆ సంఘటన మరువక ముందే బుధవారం రాత్రి కోటలోని శ్రీకోటమ్మ తల్లి కూల్‌డ్రింక్స్ దుకాణంలో గడ్డపారతో గేటు తాళం పగులగొట్టి చొరబడ్డారు. రూ.13 వేలు విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు అపహరించారు. మరోపక్క రాత్రి వేళల్లో పోలీసుల నిఘా ఉంటున్నా దొంగలు ఎక్కడా తగ్గడం లేదు.

## ఈద్గాకు రూ.50 వేలు ఆర్థిక సహాయం

కోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

కోటలోని ఈద్గా ప్రహరీ నిర్మాణానికి వైసీపీ జాయింట్ సెక్రటరీ నల్లపరెడ్డి వినోద్ కుమార్‌రెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు.తన తండ్రి దివంగత నల్ల పరెడ్డి హరినాథరెడ్డి జ్ఞాపకార్థంగా రూ.50 వేలు జామియా మసీదు ముతవల్లి షేక్ చాన్‌బాషాకు వినోద్‌కుమార్‌రెడ్డి అందజేశారు.

## ప్రజా బలమున్న నాయకుడు జగన్

### నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వాకాడు,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని తిరుపతి జిల్లావైకాపా అధ్యక్షు లు, వెంకటగిరి వైకాపా సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా గెలుపు వైకాపా దేనని ఆయన స్పష్టం చేశారు.175,కి 175 సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. గూడూరు వైకాపాఅభ్యర్థి మేరిగ మురళిధర్‌ను ప్రజలు గెలిపించా లని కోరారు.ఆయన వెంట వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, జెసిఎస్‌కన్వీనర్ సుధాకర్ నాయుడు, సనిల్ రెడ్డి, విజయ్‌సారధిరెడ్డి రవికుమార్, శ్రీహరి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచండి ...లావణ్య

దొరవారిసత్రం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :

గ్రామాల్లో మురికినీరు నిల్వచేరకుండా పారిశుద్ధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎపిడిమాలజిస్టు లావణ్య అధికారులకు తెలిపారు.వడ్డికండ్రిగలో డెంగ్యూ జ్వరంలో ఒకరు మృతిచెందడంతో ఆమె గురువారం వైద్యాధికారులతో కలిసి వడ్డికండ్రిగ గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో పర్యటించి వీధులు, ఇంటిపరిసరాలను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిడిమాలజిస్టు లావణ్య మాట్లడుతూ గ్రామంలో మురికినీరు నిల్వచేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషతనీరు తాగడం వల్ల రోగాలబారిన పడుతారని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగివుండాలన్నారు. ఆమె వెంట డాక్టర్ చైతన్య, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

## నువ్వు లోకలో.. నేను లోకలో రా తేల్చుకుందాం

### – మేరిగ మురళిపై పాశం సునీల్‌కుమార్ ఫైర్
### – మీకు ప్రజలే బుద్ధి చెబుతారు

గూడూరు రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



నువ్వు లోకలో నేను లోకలో రేపు ప్రజా క్షేత్రంలో ప్రజలే తేలుస్తారని, ప్రజలే మీకు బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ అన్నారు. గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అభివృద్ధి జరిగిందంటే అది మా ప్రభుత్వంలోనే అని ఆయన చెప్పారు. గురువారం గూడూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో పార్టీ కారానయలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బాబు ప్రకటించిన మొదటి లిస్ట్‌లో తన పేరు వచ్చిందంటే అది మీ అందరి సహకారమేనని చెప్పారు. కొందరు నేను లోకల్ కాదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని, పోటీ చేయాలి అనుకున్నప్పుడు చేసే విమర్శలలో నిజాలు ఉండాలి, ఏదిపడితే అది మాట్లాడకూడదని హితలు పలికారు. రేపు జరిగే ఎన్నికల్లో ప్రజలు తీర్పునిస్తారని, ఎవరో లోకల్ ఎవరు నాన్ లోకల్ తేలిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, మద్దాలి సర్వోత్తమరెడ్డి, కిషోర్‌నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడలి కొండపై శివరాత్రి ఉత్సవాలు

కోట,పిబ్రవరి 29 ప్రభాతవార్త

కోట మండలం గూడలి కొండపై వెలిసిన శ్రీపర్వత వర్ధని శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 8న మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించ నున్నట్లు గూడలి ఉపసర్పంచ్ విజయసారధిరెడ్డి చెప్పారు. ఆమేరకు గురువారం ఆయన కొండపై భక్తలకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8న అన్నదానం ఉంటుందన్నారు. తిరుపతి నుంచి 15 మంది వేదిపండితుల ఆధ్వర్యంలో పూజలు జరుగుతాయన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు - తెదేపా

కుప్పంరూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబా బునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో పొత్తు పెట్టుకు న్నారని మున్సిపల్, మండల టిడిపి అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాడేపల్లి గూడెం లో జరిగిన సభ చూసి తాడేపల్లి ప్యాలస్ దద్దరిల్లిందన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి తమదన్నారు.రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టిడిపిదగ్గర ఉందన్నారు. ప్రజల సొమ్ము దోచుకో కుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. గతంలో తెదేపాను వీడిన వారు మరలా పార్టీలోరావాలనుకుంటే ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు కాణిపాకం వెంకటేష్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## 7న పెద్దిరెడ్డిచే పట్టు వస్త్రాల సమర్పణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది అత్యంత ప్రధాన్యాత ఉంది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందిస్తుందని ప్రభుత్వం జిఓ జారి చేసింది. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రతి ఏడాది స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించారు.ఈ నేపథ్యంలో ఈ నెల 7న మధ్యాహ్నం స్వామి అమ్మవార్లకు ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను అందించుటకు ప్రభుత్వం ఆదేశించింది.ఈ మేరకు ఆలయాధికారులు పట్టు వస్త్రాల సమర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపిటిఎఫ్ నాయకులు అన్నారు. గురువారం శ్రీకాళహస్తి తహశీల్దార్ కేంద్రం ఎదుట సమస్యల పరిష్కారం నిమిత్తం ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా తిరుపతిజిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన 12వ పిఆర్‌సి, మధ్యంతర భృతి 30శాతం చెల్లించాలని 11వ పిఆర్‌సి బకాయిలను వెంటనే ఒకేసారిగా చెల్లించాలని, సిపిఎస్,డిఏల మొత్తాన్ని 90శాతం క్యాష్ రూపంలో తక్షణమే చెల్లించాలని పిఎఫ్, ఏపిజిఎల్ఐ రుణాలు, క్లైములు మరియు 11వ పిఆర్సీ డిఏలు సరెండర్ లీవ్ నగదుగా మార్చుకునుటకు మరియు మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పెన్షన్ 70 నుంచి 75 వయసు మధ్య వారికి 10శాతం 75 నుంచి 80ఏళ్ళ వయస్సు మధ్య వారికి 15శాతం మంజూరు చేయాలని టీచర్ల నియామకం చేపట్టాలని అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేసి వారికి రెగ్యులర్ స్కేలుతో వారికి నియమించాలన్నారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణతో పాటు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కె.వెంకటాద్రి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు మునుస్వామిబిఎన్.మునిరాజ, కుమార్, పవన్ మరియు ఏపిటిఎఫ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాపుల అభివృద్ధి తెలుగుదేశంపార్టీకే సాధ్యం

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



కాపుల అభివృద్ధి ఒక్క తెలుగుదేశంపార్టీకే సాధ్యమని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలో కాపుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత దివంగత నేత బొజ్జలగోపాలకృష్ణారెడ్డిదే అని ఎంతో మంది ట్రస్టుబోర్డు ఛైర్మన్లుగా, కౌన్సిలర్లుగా, మున్సిపల్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించి ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. నేడు కాపులపై దాడులు దౌర్జన్యాలు చేస్తూ వారిని హింసిస్తున్న వైకాపా ప్రభుత్వానికి ఒక్క వైసిపికే దక్కిందన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో కాపులకు కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో రుణాలను మంజూరు చేసిన ఘనత బొజ్జలగోపాలకృష్ణారెడ్డిదే అని రాబోవు ఎన్నికల్లో వారి ఆశయసాధనకోసం పనిచేస్తున్న తనను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సుధీర్‌రెడ్డితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడుతో పాటు తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మండలసుబ్రమణ్యం, మునిరామయ్య, నత్తయ్య, కిషోర్, కమల్, హరి తదితరులు పాల్గొన్నారు.

## బసవయ్యపాలెం గ్రామస్తులు తెదేపాలో చేరిక

తొట్టంబేడు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని బసవయ్యపాలెం గ్రామస్తులు వైకాపా నుంచి టిడిపిలో చేరారు. గురువారం కమల్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి టిడిపి ఇన్‌ఛార్జి సుధీర్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ డీలర్ నాధముని, మాజీ సర్పంచ్ దాము, ఉపాధ్యక్షుడు చెంగయ్య, కుమార్, శివ, సాంబయ్య, బాల, చిన్న, రామయ్య, మరియు వందమందికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వైకాపా నుంచి టిడిపిలోకి వలసలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



22వ వార్డు ఇన్‌ఛార్జి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం, మరియు మైనార్టీ నాయకుడు జావిద్‌ల ఆధ్వర్యంలో దేవరమిట్ట, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల నుంచి స్థానిక ఊరందూరులోని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సమక్షంలో సుమారు 100 మంది కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వీరికి తెలుగుదేశంపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, డాక్టర్ ఉమేష్‌రావు, , వార్డు అధ్యక్షులు పూలశేఖర్, బూత్ ఇన్‌ఛార్జి చెంబేటి బాలయ్య, అనూష, శివకుమార్, సులేమాన్, రమణ, మునెయ్య, అజీమ్ బాష, సుధాకర్, ముని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే కంటి చూపు కాపాడుకోగలం -డాక్టర్ సుధారాణి

తిరుపతిహెల్త్,ఫిబ్రవరి 29ప్రభాతవార్త:



హడావిడి ఉరుకులుపరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవడానికి, తగిన అవగాహన,నిర్ణీత సమయంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని నేత్రవైద్యురాలు, సాయిసుధ కంటి ఆస్పత్రి అధినేత్రి డాక్టర్ రాళ్ళపల్లి సుధారాణి కోరారు. డయాబెటిక్ ఉన్నవారిలో రెటినోపతి కంటివ్యాధి వస్తుందని, ఇలాంటపుడు రక్తంలో చక్కెర స్థాయిలు రెటీనాలోని రక్తనాళాలు దెబ్బతీస్తాయన్నారు. దీనికి సకాలంలో కంటి వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకుంటే చూపు కోల్పోకుండా కాపాడుకోగలరన్నారు. గురువారం తిలక్‌రోడ్డులోని సాయిసుధ కంటి ఆస్పత్రిలో డాక్టర్ సుధారాణి ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు.

## తడిచెత్త, పొడి చెత్త సేకరణకు 9 ఎలక్ట్రికల్ ఆటోలు

నగరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో తడిచెత్త, పొడి చెత్త సేకరణకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా నగరి మున్సిపల్‌కార్యాలయానికి 9 ఎలక్ట్రికల్ ఆటో లు మంజూరయ్యాయి. నూతన ఆటోలను ము న్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్‌చైర్మన్ నీలమేఘం జెండా ఊపి విధులకు పంపిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణకు నూతనంగా వచ్చిన ఎలక్ట్రిక్ ఆటోలు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వాహనాల్లో వేయాలన్నారు. ఎలక్ట్రికల్ ఆటోలు కావడంతో రూ.99 వేలతో ఈటీపీ ప్రాంగణంలో చార్జింగ్ పాయింట్‌ఏర్పాటు చేయనున్నామన్నారు. చెత్త సేకరణలో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ మంజునాథ్ గౌడ్, వైస్ చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## 397 మందికి మెగా జాబ్‌మేళాలో ఉద్యోగాలు

నగరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్ డా. పోలా భాస్కర్ ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగరి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. 653 మంది విద్యార్థులు పాల్గొనగా వివిధ ఉద్యోగాలకు 397 మంది ఎంపికయ్యారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ జాబ్‌మేళాకు నగరి, పుత్తూరు, కార్వేటినగరం, సత్యవేడు, శ్రీకాళహస్తిలోని రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు అంటూ ఆరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి 433 మంది విద్యార్థులు, ఇతరులు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పేటీయం, డిక్సన్, అపోలో ఫార్మసీ, టెక్ మహేంద్ర, టాటా ఎలక్ట్రానిక్స్, అమేజాన్ వేర్హౌస్ తదితర 20 కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 6 కళాశాలల నుంచి 355 మంది, ఇతరుల నుంచి 42 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన ఉద్యోగాల్లో నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ జాబ్‌మేళాలో పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి ప్రిన్సిపాళ్ల శ్రీనివాసులురెడ్డి, సురేష్‌బాబు, శ్రీలత, ఆంగ్ల అధ్యాపకులు, నోడల్ రిసోర్స్ సెంటర్ సమన్వయకర్త డా.పంకజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ రికార్డులు ఆకస్మిక తనిఖీ

ఏర్పేడు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త;



మండలంలోని అముడూరు, పంగూరు పంచాయతీలలోని ఉపాధి హామీ రికార్డులను డ్వామా పథక సంచాలకులు సివిశ్రీనివాస ప్రసాద్ గురువారం అకస్మికంగా తనిఖీ చేసి పని వద్ద మస్టర్లు, బ్లూ డిమాండ్ ఫామ్‌లు ఉన్నాయా, పని మొత్తం అంచనా విలువ ఎంత, వేతనాల ఖర్చు ఎంత, మెటీరియల్ ఖర్చు ఎంత, మొత్తం ఖర్చు ఎంత వంటి వివరాలు, కూలీల వేతన స్లిప్‌లు వంటి పలు అంశాలపై తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా మండల స్థాయి రికార్డులను తనఖీలు నిర్వహించి ఇటీవల జరిగిన సోషల్ ఆడిట్‌లో ఎంత రికవరి విధించారు. ఎంత మంది ఉద్యోగులు రికవరి చెల్లించారు. అనే పలు అంశాలపై తనిఖీ నిర్వహించారు. అదేవిదంగా రైతులకు ఉధ్యాన వనం పంటలను ప్రోత్సహించాలని అధికారులకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఉఫాది హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యేగా మోహిత్‌రెడ్డిని గెలిపించుకుందాం

వైకాపా యువనేత తుంటి సుధా యాదవ్

తిరుపతిరూరల్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:



ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వస్తున్న మన నవ యువ నేత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని వైకాపా యువనేత తుంటి సుధా యాదవ్ పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆశయాలను పునికిపుచ్చుకుని, జగనన్న సారథ్యంలో రాజన్నబాటలో నడవటానికి పరితపిస్తున్న నవ నాయకుణ్ణి గెలిపించుకునే సమయం ఆసన్నమైందన్నారు. బుధవారం రణధీరపురంలో 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో సుధా యాదవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ, చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. చంద్రగిరిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు.

## విద్యుత్ ఘాతానికి గురై భవన నిర్మాణ కార్మికురాలు మృతి

రేణిగుంట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



రేణిగుంట వినాయకనగర్‌లో ఇంటి నిర్మాణం జరుగుతున్న తరుణంలో గురువారం విద్యుత్ ఘాతానికి గురై స్వాతి(35) మృతి చెందింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు... రేణిగుంట బుగ్గ వీధిలో కాపురం ఉంటున్న స్వాతి ఇంటి నిర్మాణ పనికి కూలికి వెళ్లింది. నిర్మాణానికి వినియోగించే ఇనుప కమ్మీలను తీసుకుని వెళుతుండగా ప్రమాదవశాత్తు అవి విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ ఘాతానికి గురైంది. ఈ ప్రమాదంలో సృహ కోల్పోయిన ఆమెను 108 అంబులెన్స్‌లో తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటీయూ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి హరినాథ్ కోరారు.

## మహాశివరాత్రికి ఆధ్యాత్మికశోభ కనుమరుగు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ప్రసిద్ధిచెందిన శైవపుణ్యక్షేత్రాల్లో ఒకటిగా వెలసిన శ్రీకాలహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల శోభ కనుమరు గుకావడం శోచనీయం అని తెదేపా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ రాజకీయ ప్రచారానికి దేవుడిని సైతం లెక్కచేయకుండా తమ పార్టీకి చెందిన తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లుతో పట్టణాన్ని కప్పేసిన అధికార వైకాపా నాయకత్వం తీరుతో మహాశివరాత్రి ఉత్సవాలకు పండుగ కళతప్పిందన్నారు. శివభక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో జరిపే శివనామస్మరణ ఉండేలా చర్యలుతీసుకోవాలన్నారు. అధికారులు, పాలకులు, తమ తమవ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకోసం దైవచింతన ఉండాల్సిన చోట వ్యక్తి పూజకు దాసోహం అనడం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ఆరోపించారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు మిన్నల్‌రవి, డాక్టర్ యం.ఉమేష్‌రావు, యం.సుబ్బయ్య, నెమళ్ళూరుబుజ్జి, మునిరాజయాదవ్, బీమాలభాస్కర్, మణి, రామచంద్రయ్య, గణేష్, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం-పోలింగ్‌బూత్‌ల పరిశీలన

-టుటౌన్ సిఐ రారాజు

తొట్టంబేడు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో ఓవైపు రెవెన్యూ, మరోవైపు పోలీసు అధికారులు పోలింగ్ బూత్‌లను పరిశీలించి అక్కడ ఉన్న ఏర్పాట్లుపై ఎప్పుటికప్పుడు ఉన్నతాధికారులకుసమాచారం ఇస్తున్నారు. ఈనేపథ్యంలో టుటౌన్ సిఐ రారాజు, ఎస్ఐ విజయభాస్కర్‌రాజుతో కలసి పోలింగ్‌బూత్ అర్బన్ పరిధిలోని పోలింగ్ కేంద్రం 47,49లతో పాటు తొట్టంబేడు పోలింగ్ కేంద్రం 286ను పరిశీలించి ఇక్కడి ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యం, పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో లేవో పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిల ఆదేశాలతో ముందుకెళ్తామన్నారు.

## ఉపాధిపనులను వేగవంతం చేయండి..పిడి

తొట్టంబేడు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని గుండేలిగుంట పంచాయతీలో జరుగుతున్న మినీ అమృత్ సరోవర్ పనులను పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, సహాయ పథక సంచాలకులు ప్రేమ్‌కుమార్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా వీరు కూలీలతో మాట్లాడుతూ దినసరి వేతనం రూ.272 రావాలంటే కొలత ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు తెలిపారు. పనిచేసిన ప్రతి కుటుంబం 100రోజులు పూర్తి చేయాలని మరియు ఎక్కువగంటలు పనిచేయాలని కూలీలకు వివరించారు. అనంతరం ఎపిఓ సుజాత మాట్లాడుతూ మండలంలో మొత్తం 8755జాబ్‌కార్డులు ఉన్నాయని 14 గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని రోజు 732మంది కూలీలు పనిచేస్తున్నారన్నారు. ఉపాధిహామీ కూలీలకు పనులు జరిగేచోట అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎపిఓ సుజాతను ఆదేశించారు.

## మేధాశక్తిని పెంచుకోవాలంటే సైన్సు ఎంతో అవసరం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



జాతీయ సైన్సు దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని బాబుఅగ్రహారంలోని సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆసక్తికరమైన సైన్సు ప్రయోగాలను ప్రదర్శించారు. ఈప్రయోగాల్లో నీటిని శుద్ధిచేయువిధానం, కాలుష్యనివారణ మార్గాలు, అగ్ని ప్రమాదాల హెచ్చరిక యంత్రాలు, పర్యావరణ పరిరక్షణ మార్గాలతో పాటు యుకెజి చదువుతున్న చిన్నారి అనన్య ప్రధమ చికిత్స కిట్‌ను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకుంది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీధర్‌శర్మ, హెచ్ఎం సరిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని ఆదరించండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజలకు సస్యశ్యామలమైన పాలన రావాలంటే మాజీ ట్రస్టుబోర్డు సభ్యురాలు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జంగాలపల్లి అన్నపూర్ణమ్మ పిలుపునిచ్చారు. పట్టణంలోని తేరువీధి, నగరివీధుల్లో ఆమె పర్యటించి కాంగ్రెస్‌పార్టీ అభిమానులకు కరపత్రాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ వీరాభిమానులకు నిరుపేదల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ ఆశయాలను నెరవేర్చాలంటే రాహుల్‌గాంధీ ఆశయాలను, ఆలోచనలను అందించాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, చెంగయ్య, మునిరెడ్డి, రాము, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## 3 దశాబ్ధాల సమస్యకు మంత్రి చొరవతో పరిష్కారం

నగరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



రూరల్ మండలం వేలావడి ఎస్టీ కాలనీకి రూ.35 లక్షల నిధులతో నిర్మించే రోడ్డుకు, కావేటిపురం దళితవాడకురూ.10 లక్షల నిధులతో నిర్మించే రోడ్డుకు, బీరకుప్పంలో 15 లక్షల వ్యయంతో నిర్మించే సిమెంటు కాలువలకు మంత్రి రోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సెల్వమణి గురువారం భూమిపూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. కార్యక్రమంలోఎంపీపీ భార్గవి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీలు చంద్రారెడ్డి, జ్యోతి, కో-ఆప్షన్ సభ్యుడు దస్తగిరి, నాయకులు వేలాయుధం, ఛాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రదర్శనకు విశేష స్పందన



నారాయణవనం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకొని పరమేశ్వరమంగళంలోని శ్రీ చైతన్య స్కూల్-2లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎజిఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎజిఎం సురేష్, ప్రిన్సిపాల్ కె గోపి మాట్లాడుతూ భౌతికశాస్త్రంలో సివి రామన్ చేసిన అపారమైన సేవలను గుర్తుచేశారు. అకడమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ, డీన్ శ్రీహనివర్మ, సీ బ్యాచ్‌ఇంచార్జ్‌వినోద్‌కుమార్, ఇంచార్జ్‌లుసౌమ్య, నగేష్, సైన్స్ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రానీయకండి : అర్‌డబ్లుఎస్ డిఇఇ

నారాయణవనం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :



సత్యవేడు నియోజకవర్గంలోని గ్రామీణా నీటిసరఫరా విభాగం సత్యవేడు-2 పరిధిలోని కెవిబిపురం, పిచ్చాటూ రు, నారాయణవనం, పుత్తూరు మండలంలోని పుత్తూరు, వడమాలపేట మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, మెకానిక్‌లు కలిసి కట్టుగా పనిచేసి తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత చర్యలుతీసుకోవాలనిఅర్‌డబ్లుఎస్ డిఇఇ దామోదరంనాయుడు తెలిపారు. ఈ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా మరమ్మతు గురైనా బోర్లను మరమ్మతుచేయాలన్నారు.

## వైభవంగా శ్రీ పాలమునేశ్వర స్వామిఆలయ జీర్ణోధారణ

నగరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



నగరిలోని శ్రీ పాల మునేశ్వర స్వామి ఆలయం జీర్ణోధారణ బాలాలయ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి .వేద పండితులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. ఆలయని ర్మాణానికి తమవంతు సహకరిస్తామని స్థాని కులు వ్యాపార వేత్తలు, స్వామివారి సేవకులు ముందు వస్తున్నారని ఆలయ సేవా కమిటీ సభ్యులు తెలిపారు.

## జనసేనలోకి రామసముద్రం యువత

వడమాలపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



మండలంలోని రామసముద్రం గ్రామానికి చెందిన యువత గురువారం జనసేన పార్టీలో చేరారు. నగరి ఇన్‌చార్జి మహేష్ రామసముద్రం యువతను జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తూకండువాలు కప్పారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లా డుతూ జనసేన సైనికులు సమన్వయంతో టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ను గెలిపించాలని కోరారు. మహేష్, సుధాకర్, విష్ణు, ప్రశాంత్, మోహన్‌లతో పాటు 20 మంది యువకులు జనసేనలో చేరారు. మండల జనసేన అధ్యక్షులు మునిశేఖర్, నాయకులు దేవ, చక్రవర్తి, కుమార్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ బాధిత కుటుంబానికి మంత్రి సోదరులు ఆర్థిక సాయం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలో ఫ్లెక్సీ బాధిత కుటుంబానికి గురువారం 20 వేలు ఆర్థిక సాయం మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి అందజేశారు. పుత్తూరు పట్టణంలో ఇటీవల వాసు అనే ఫ్యాక్టరీ కార్మికుని ఇంటి మీద ఫ్లెక్సీ పడి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గృహోపకరణాలు దగ్ధం అయ్యాయి. దీనిపై స్పందించి మంత్రి రోజా సూచనలు మేరకు మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు వాసు, జ్యోతిలక్ష్మిలకు రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలకు "బాబు రావాలి"

టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్

చంద్రగిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ అన్నారు. కోరారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం బందార్లపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు టిడిపి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఉపాధి అవకాశాలు కల్పించే కంపెనీలను జగన్ మొండివైఖరితో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తున్నందున యువత భవిష్యత్తు బాగుయేసేందుకు బాబు రావాలని అన్నారు. టిడిపి అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించుకుని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

## జగనన్నకు రెండు కళ్లు లాంటివి

ఏర్పేడు, ఫిబ్రవరి29,ప్రభాతవార్త;



రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలు రెండు కళ్ళు లాంటివని జగనన్న ప్రతి సమావేశంలో చెపుతుంటారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తనయ పవిత్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లను సన్మానించి సర్టిపికెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగనన్న వాలంటీర్ వ్యవస్థను తీసుకుని వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ఆ వ్యవస్థను చూసి హేళనగా మాట్లాడారు. అదే వ్యవస్థ కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా ప్రజలకు సేవ చేశారు. దేశ ప్రధాని సైతం మన జగనన్న తీసుకొచ్చిన వాలంటీర్స్ కరోనా సమయంలో చేసిన సేవను చూసి అభినంధించారు. కులమతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధీదారునికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, ఎంపిపి గీత, వైస్ ఎంపిపిలు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసుల యాదవ్, కో ఆప్షన్ మెంబరు బత్తిశెట్టి, సర్పంచులు, ఎంపిటీసి మెంబర్లు, ఎంపిడివో గిడ్డయ్య తదితర శాఖ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించండి

.తొట్టంబేడు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



అభివృద్ధి కావాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించాలని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలరిషితారెడ్డి అన్నారు. ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా మండలంలోని చోడవరం పంచాయతీ, శేషమనాయుడుకండ్రిగ పంచాయతీ, పెన్నలపాడు గ్రామాల్లో ఆమె పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలని బొజ్జలసుధీర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీచేస్తూ వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను వివరించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, పూడి మాజీ సర్పంచ్ మునిరత్నం, ప్రతాప్‌రెడ్డి, మురళీ, గ్రామనాయుడు చంద్రారెడ్డి, మండల బిసి నాయకులు సురేంద్రయాదవ్, మునిరాజనాయుడు, తాతయ్య, గురునాధం, ఎర్రయ్య, వెంకటయ్య, ధన, చెంచురామిరెడ్డి, విజయనాయుడు, ప్రభాకర్‌నాయుడు, భార్గవ్, ప్రసాద్, పరశురాం, రాజేష్, నరేంద్ర, బాలమురళీ, పెంచలయ్య, ప్రసాద్, నాగేంద్ర, వాసు, వెంకటయ్య, శేఖర్, శీను, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్రీడాస్థలం -మీ మేలు మరచిపోలేం

తిరుపతి,ఫిబ్రవరి 29ప్రభాతవార్త:



తిరుపతిలో టిటిడి ఉద్యోగులకు ఇండోర్‌స్టేడియం ఏర్పాటుచేసేలా 7.50కోట్ల రూపాయలు మంజూరు చేసిన టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిని టిటిడి ఉద్యోగులు కలిశారు. గురువారం ఉదయం భూమనను ఉద్యోగులు ప్రసాద్, వాసు, వెంకటరమణ, అనిల్, యశ్వంత్, క్రాంతి, వేణు, బాలాజీ కలసి సన్మానించి ,కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రికి భారీ బందోబస్తు-కట్టుదిట్టమైన భద్రత

### -భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి -పోలీసు సిబ్బందికి ఎస్‌పి ఆదేశాలు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఈనెల 3వ తేదీ నుంచి జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ పోలీసు సిబ్బందిని, అధికారులను, ఆలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆమె శ్రీకాళహస్తీశ్వ రాలయానికి విచ్చేసి క్యూలైన్లు, భక్తులకు కల్పించాల్సిన సదుపా యాలను గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 8న శివరాత్రి రోజున సుమారు 2లక్షల మందికిపైగా భక్తులు విచ్చేస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సుమారు 1000 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలు, పట్టణ వ్యాప్తంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. పట్టణానికి వచ్చే వాహనాలను నిరంతరం క్షుణ్ణంగా తనిఖీలు చేయడానికి పట్టణ సరిహద్దుల వద్ద పోలీస్‌చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన రోజులైన మహాశివరాత్రి, రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవం రోజున బాల్యవివాహాలు నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి లోనే కాకుండా ప్రముఖ శైవక్షేత్రాల్లో గట్టిపోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లోటుపాట్లను బేరీజు వేసుకుంటూ సరికొత్త ప్రణాళికతో అన్నిశాఖలను సమన్వయంతో సమిష్టిగా కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది 24/7 ఎల్లవేళలా భక్తు లకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్ణ యం తీసుకున్నామన్నారు. సమావేశంలో ట్రైనీ ఐపిస్ దేవరాజ్‌మనీష్ పాటిల్, అదనపు ఎస్పీలు వెంకటరావు, పరిపాలన ఎస్పీ కులశేఖర్, శాంతిభద్రతల ఎస్పీ విమల కుమారి, సెబ్‌రాజేంద్ర, డిఎస్పీలు భాస్కర్‌రెడ్డి, ఎస్పీ బీమారావు, ట్రాఫిక్ ట్రైనీ డిఎస్పీ సింధు ప్రియ, సిఐలు నరసింహారావు, అజయ్ కుమార్, రారాజు, ఎస్‌ఐలు, రెవెన్యూ అధికారులు ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో ఎస్‌వినాగేశ్వరరావు ఆలయాధికారులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది : గాలి భానుప్రకాశ్



పుత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : తాడేపల్లిగూడెంలో టిడిపి, జనసేన నిర్వహించిన ఉమ్మడి సభలో జన సముద్రాన్ని చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ తెలిపారు. గురువారం పుత్తూరు మునిసిపాలిటీలోని 21వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి సభలో జన సముద్రాన్ని చూసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓటమి భయంతో వణుకుతున్నారన్నారు. వైసిపి దొంగలు, దోపిడీదారులకు వ్యతిరేకంగా టిడిపి, జనసేన పోరాడుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. టిడిపి అన్న క్యాంటీన్‌లు పెట్టి పేదలకు కేవలం 5 రూపాలకే అన్నం పెడితే జగన్‌రెడ్డి వాటిని మూయించార న్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన సుమారు 120 సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. వైసిపి వేధింపులు భరించలేకే అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారీ ఆంధ్రా నుంచి పారిపోయారని తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసమే టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిందని, రాష్ట్రాభివృద్ధికి తగిన మాస్టర్ ప్లాన్ టిడిపి-జనసేనల వద్ద వుందని తెలిపారు. అనంతరం 21వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు లోకనాథ్‌రెడ్డి, గజేంద్ర, మునికృష్ణ, కుప్పయ్య, నరసింహులు, రామ్‌దాస్, నాగభూషణ్, ప్రవీణ్‌కుమార్‌లను పార్టీ కండువా చేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి ఎన్.చినబాబు, పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై పూర్తి అవగాహన

### - జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్



చిత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: రాజ్యాంగంలో పిల్లలకు కల్పించిన చట్టాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థకార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరు ణకుమార్ అన్నారు. స్థానిక చైతన్య స్కూల్‌లో గురువారం సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ ఎంఇఓ సెల్వరాజ్, ప్రిన్సిపాల్ సాగరికలతో కలిసి పాఠశాలలోని 7, 8 తరగతుల విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలోఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ మాట్లాడుతూ గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లకు సంబంధించి విద్యార్థులు పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. అనంతరంసైన్స్ ఫెయిర్‌లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్ బహుమతులు ప్రదానం చేశారు.

## పుత్తూరు సిద్దార్థలో ఆకట్టుకున్న... వికసిత్ భారత్ అవగాహన సదస్సు



నారాయణవనం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : పుత్తూరు సమీపం నారాయణవనం మండలం సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడి టోరియంలో గురువారం వికసిత్ భాతర్‌పై అవగాహన కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిల్లీమినిస్ట్రీఆఫ్ డిఫెన్స్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఎంతో మంది యువ ఇంజనీర్లు టెక్నాలజీ వైపు దూసుకెళ్తాతున్నారన్నారు. ప్రస్తుతం 20వేల పరిశ్రమలు డిఆర్‌డిఓ క్రింద పని చేస్తున్నాయని రోజు రోజుకి టెక్నాలజీ కల్‌గ్రోత్ మెరుగుపడుతోందని చెప్పడానికి ఇది వరకు దేశ వ్యాప్తంగా 800మంది ఇంజనీర్లు సంవత్సరానికి బయటకు వచ్చేశారని వారికిఉద్యోగాలు లభించేవి కాదని ప్రస్తుతం 1.3 మిలియన్ ఇంజనీర్లు స ంవత్సరానికి బయటకు వస్తున్నారని వారిలో 90శాతం మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. అనంతరం విద్యా ర్థులతో ముఖాముచ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ కె.అశోకరాజు, ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రాజు, రమేష్, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలోనే గ్రామీణ అభివృద్ధి

### - రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: వైకాపా పరిపాలనలోనే గ్రామీణ అభివృద్ధి శరవేగంగా జరిగిందని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ఎంబి కుమార్‌రాజాఅన్నారు. గురువారం బంగారు పాళ్యం సచివాలయం-1, సచివాలయం-2ల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ వాలంటీర్లకు సేవా పురస్కా రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థనుతీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో వుండి తమసేవలను ప్రజ లకు అందించాలన్నారు. అనంతరం సచివాలయంలో పంచాయతీ పాలకవర్గ శిలాఫలకంను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు, ఎంపిటిసీ ఉషారాణి, గ్రామ కార్యదర్శులు శంకరయ్య, అవంతి, రోప్ సంస్థ డైరెక్టర్లు ధనశేఖర్, శ్రీలతలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు జాతీయ స్థాయి బహుమతులు



కుప్పం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయిసా ంకేతిక మేళాలో ఉత్తమ ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించినట్లు కళాశాల ఛైర్మన్ బిసి నాగరాజ్ తెలిపారు. తమిళనాడులోని తంద్రై పెరియాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వేలూరు)లో జరిగిన పోటీల్లో తమవిద్యార్థులు జయచంద్ర, మునిసాయి, మహేష్, సోహన్ లకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అండ్ సర్వీసెస్ సంస్థ మేనేజర్ ఉమాశంకర్ బహుమతులు అందించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, హెచ్ఒడి డా॥ శేఖర్ తదితరులు అభినందించారు.

## ఎస్‌ఐల బదిలీలు

చిత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: అనంతపురం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ జిల్లాలోని పలువురు ఎస్‌ఐలను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన ఎస్‌ఐల వివరాలిలా వున్నాయి.

| పేరు | ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న స్టేషన్ | బదిలీ అయిన స్టేషన్ |
|---|---|---|
| 1.టి.ప్రసాద్ | సిసిఎస్, చిత్తూరు | చిత్తూరు-2టౌన్ |
| 2.ఎస్.లోకేష్ | విఆర్, చిత్తూరు | పెనుమూరు |
| 3.బి.రామాంజనేయులు | జిడినెల్లూరు | యాదమరి |
| 4.ప్రతాప్‌రెడ్డి | గంగవరం | చౌడేపల్లి |
| 5.ఇ.బాబు | సిసిఎస్‌చిత్తూరు అటాచ్డ్ | చిత్తూరుట్రాఫిక్ పిఎస్‌వి.కోట యుపిఎస్ |
| 6.వై.సుమన్ | విఆర్ చిత్తూరు | నగరి యుపిఎస్ |
| 7.ఇ.జయప్ప | చిత్తూరు ట్రాఫిక్ | డిసిఆర్‌బి చిత్తూరు |
| 8.సి.వెంకటేశ్వర్లు | విఆర్, చిత్తూరు | డిఐసి చిత్తూరు |
| 9.యు.వెంకటేశ్వర్లు | ఐరాల | వెదురుకుప్పం |
| 10.బి.రమేష్‌బాబు | వెదురుకుప్పం | ఐరాల |
| 11.పి.శ్రీనివాసరావు | కాణిపాకం | గుడిపాల |
| 12.కె.రామ్మోహన్ | గుడిపాల | కాణిపాకం |
| 13.కె.స్వర్ణతేజ | విఆర్, చిత్తూరు | డిసిఆర్‌బి, చిత్తూరు |
| 14.బి.సుబ్బారెడ్డి | విఆర్, చిత్తూరు | డిటిసి, చిత్తూరు |
| 15.ఎం.రాజకుళ్ళాయప్ప | విఆర్ చిత్తూరు | ఎస్‌ఆర్‌పురం |
| 16.కె.శాంతమ్మ | విఆర్ చిత్తూరు | దిశాపోలీస్ స్టేషన్, చిత్తూరు |
| 17.బి.భారతి | చిత్తూరు వన్‌టౌన్ | ఎస్‌బి చిత్తూరు |

## మున్సిపల్ కమిషనరుగా నాగేశ్వరరావు బాధ్యతలు



కుప్పం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : కుప్పం మున్సిపాలిటీ కమీషనరుగా నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి కుప్పం కమీషనరుగా నియమితులయ్యారు. ఈసందర్భంగా నూతన కమీషనర్ నాగేశ్వరరావు మున్సి పల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమీషనర్‌ను ఛైర్మన్‌డా॥సుధీర్‌ఘనంగా సత్కరించారు. అంతకుముందు మున్సి పల్ ఉద్యోగులు నూతన కమీషనరును ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వామ్మో డెంగ్యూ ...!

దొరవారిసత్రం :ఫిబ్రవరి 29 ప్రభాతవార్త ; గ్రామాల్లో ఎవరికి జ్వరం వచ్చినా వామ్మో డెంగ్యూ అంటూ ఆసుపత్రుల చుట్టూ పరుగులు తీస్తున్నారు. వడ్డికండ్రిగలో డెంగ్యూ జ్వరంతో ఇకరు మృతిచెందడంతో గ్రామాల్లో ప్రజలకు జ్వరంవస్తే డెంగ్యూ అంటూ హడలిపోతున్నారు. మండలంలో నేలపట్టు, వడ్డికండ్రిగ, వెదురుపట్టు, వేణుంభాక, ఉచ్చూరు, తదితరగ్రామాల్లో విషజ్వ రాలతోప్రజలువణికిపోతున్నారు. మఖ్యంగా నేలపట్టు, వడ్డికండ్రిగలో ఒక కుటుంబంలో ఒకరిద్దకిరివిషజ్వరాలు రావడం, డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ప్రైవేటు వైద్యశాలల చుట్టూపరుగులు తీస్తున్నారు. జిల్లాఉన్నతాధికారులు స్పందించి విష జ్వరాలు ప్రభలుతున్న గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు..

## సంక్రాంతిని తలపించిన ఆవుల పబ్బం



పరికిదొన(చౌడేపల్లి), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : చౌడేపల్లికి పడమరువున్నపంచాయతీ గ్రామాల్లో గురువారం జరిగిన ఆవుల పబ్బం సంక్రాంతిని తలపించింది. సాధారణంగా సంక్రాంతి రోజున పశువుల ను అలంకరించి ఊరేగిస్తారు. అయితే ఆ పండుగకు మండలంలోని 12గ్రామాల ప్రజ లు దూరంగా వుంటారు. పరికిదొన, ఆమినిగుంట, గడ్డంవారిపల్లి పంచాయతీలకు చెందిన 12 గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రైతుల చేతయారు చేయబడ్డ చాందినీ బండ్లు చూపరులను ఆకట్టుకొన్నాయి. కాటమ రాజును నెలకొల్పి పరికి దొనకుచేరుకొని అక్కడస్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామాలు విడచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ ఆవులపబ్బానికి రావడంతో ఆయా ఆగ్రా మాల్లో పండుగ వాతావరణం నెలకొనింది.

## తిరుపతిలోనూ భక్తులకు నిత్యాన్నదానం

తిరుమల, ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి: బయటిప్రాంతాలనుండి తిరుపతిలోని స్థానిక ఆలయాల సందర్శనకు విచ్చేస్తున్న భక్తులకు గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ఇకనుండి నిత్యాన్నదానం అందించే సదుపాయం కలిగింది. రోజూ రెండువేలమంది భక్తులకు అన్నప్రసాదం అందించేలా చూస్తు న్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ఉన్న పాతమ్యూజియంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు.

## వెంకటగిరిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



ప్రధాని నరేంద్రమోదీ పేదప్రజలకోసం సూర్యఘర్‌పథకాన్ని ప్రవేశపెట్టి, దీన్ని లబ్ధిపొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బీజేపి రాష్ట్రకార్యదర్శి, ప్రజాపోరు జిల్లా కన్వీనర్ మునిసుబ్రమణ్యం, వెంకటగిరిలో ఈ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. (ప్రభాతవార్త-తిరుపతి

## కాణిపాకం ఆలయానికి వెండి అష్టలక్ష్మీ తట్టవిరాళం



కాణిపాకం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు ఓ భక్తుడు గురువారం వెండి అష్టలక్ష్మి, తట్ట విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మల్లవు లనే భక్తుడు సుమారు 1.50 లక్షల రూపాలయవ్యయంతో ఒక కిలో 800 గ్రాములు వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన అష్టలక్ష్మి బిందె, తట్టనువిరాళంగా అందజేశారు. దాతలలు వీటిని ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాబులకు అందజేశారు. దాతలయు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శన ం కల్పించి తీర్థ ప్రసాదాలలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానంలో భోజనం చేసిన కలెక్టర్



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమీక్షా సమావేశం అనంతరం అన్నదాన సత్రంలో ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివా సులు, ఆలయాధికారులు, భక్తులతో కలసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న భోజనం ఎంతో బాగుందని నాణ్యతగా అందించాలని ఆలయ ఛైర్మన్‌కు సూచించారు.

## విశ్రాంత ఉద్యోగులకు సత్కారం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ శ్రీకాళ హస్తి తాలూకా యూనిట్‌లోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం, బిఎన్ కండ్రిగ మండలాల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షనర్ల భవనంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా వ్యవస్థాపక అద్యక్షులు బెట్టంగురవయ్య, అసోసియేట్ అధ్యక్షులు ఏ.పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి బి.వెంకయ్య, కోశాధికారి యు.వెంకటరమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాధ్యక్షులు గురురాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.జయరామరావు, యస్.మహబూబ్‌బాషా, రాష్ట్ర కార్యదర్శిలు సురేంద్రరెడ్డి, ఎ.కృపావరమ్మ, తిరుపతి అధ్యక్షులు కెఆర్.శంకర్, జిల్లా కోశాధికారి టి.సిద్దయ్యలు విచ్చేశారు. అనంతరం పలువురు అతిధులు మాట్లాడుతూ సంఘబలోపేతం కోసం చర్యలుతీసుకోవాలని భవననిర్మాణానికి కావాల్సి న సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం విశ్రంత ఉద్యోగులైన ఎ.పాండురంగం, ఎస్‌వి.సంజీవని, జి.మణిలాదేవి, పి.శ్రీనివాసులు, వారణాశి రామ్య, బొజ్జలనాగరాజకుమారి, వై.వెంకటరత్నమ్మ, ఎస్.వెంకటేశ్వర్లు, బి.కోదండయ్య, ఎస్.ఖాశింజీ, వై.జయరామయ్య, కె.సుబ్రమణ్యం, టి.కామేశ్వరి, ఎస్.శశిధర్, కె.బాలయ్య, పి.అశ్వత్థరెడ్డి, బి.వెంకటక్రిష్ణయ్యజెట్టి, ఆలూరి శారదాంబళ్, కె.చంద్రశేఖర్, గడ్డం భాస్కర్, డివి.సూర్యనారాయణమూర్తి, ఎస్.ధర్మలింగం, ఎ.వెంకటముని, ఎస్.ఉదయశంకర్, ఎ.చక్రవర్తి, పి.బలరాంపిళ్ళై, బి.చంద్రారెడ్డిలను దుశ్శాలువతోసత్కరించి మెమొంటోను అందించారు. కాగా సంఘ ప్రధాన కార్యదర్శి బి.వెంకయ్య, రేణుకాదేవి దంపతులను సంఘసభ్యులందరు కలసి సత్కరించారు.

## పెద్దిరెడ్డి కుటుంబానికి శివరాత్రి ఆహ్వానం



శ్రీకాళహస్తి, పిబ్రవరి 29 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 3 నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు రావాలని, శివయ్య సేవలో తరలించాలని కోరుతూ గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి.యస్. నాగేశ్వరరావులు పెద్దిరెడ్డి కుటుంబానికి ఆహ్వాన పత్రికలను అందించారు. శ్రీకాళహస్తి నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిధున్ రెడ్డిలకు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి.యస్ నాగేశ్వరరావు, ఎఇఓ ధనపాల్, వేదపండితులు నారాయణ స్వామి, వశిష్ట శర్మలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రిషిబ్‌శెట్టి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాల యానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో సినీనటులు, రాజకీయ నాయకుల సందడి పెరిగింది. గురువారం కర్నాటకకు చెందిన కాంతారా ఫేమ్, కన్నడ సూపర్ స్టార్ రిషిబ్‌శెట్టి కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లను స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. తరువాత వైకాపా పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రిషిబ్‌శెట్టి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజల అనంతరం ఎంఎల్‌ఏ ఆయనను కలంకారి కళాఖండంతో సత్కరించారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమాల్లో బియ్యపు శ్రీవాణి, పవిత్రారెడ్డి, బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్‌శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంట చెరువు పరిరక్షణకు దీక్ష

### -బడి సుధా యాదవ్ 'ఆమరణ నిరాహార దీక్ష'



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: తుమ్మలగుంట చెఱువును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ...బడి సుధా యాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దాదాపు 100 ఎకరాలలో ఉన్న చెఱువును అన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం చెర్లోపల్లి కూడలి వద్ద టెంట్ ఏర్పాటు చేసి ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. నిరాహార దీక్షలో బడి సుధాయాదవ్ మాట్లాడుతూ తిరుపతి, తిరుపతిరూరల్ పరిసర ప్రాంతాలలో చెరువులు అన్యాక్రాంత కావడంతో భూ గర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, భవిష్యత్‌లో త్రాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని వాపోయారు. తుమ్మలగుంట చెఱువు పరిరక్షణకై ప్రాణత్యాగానికైనా సిద్ధమేనని ప్రకటించారు. ఇటీవల తుమ్మలగుంట చెరువు కనబడుటలేదని రెవెన్యూకు, పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తుడ నిధులతో ప్రజా ఉపయోగం లేని నిర్మాణాలు చేసారన్నారు. చెరువులలో అక్రమ నిర్మాణాలపై గ్రీన్ ట్రిబ్యునల్ అక్షింతలు వేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఆమరణ నిరాహార దీక్షలో ఉన్న రాష్ట్ర ఓబిసి ఫోరం అధ్యక్షుడు బడి సుధాయాదవ్‌కు పలువురు సంఘీభావం, మద్దతును తెలియజేసారు.

**ప్రశ్నించినందుకు నాపై కుట్రలు పన్నుతున్నారు: బడి సుధా యాదవ్**

చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకు అధికార పార్టీ నాయకులు తనపై కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని బడి సుధా యాదవ్ ఆవేదన వ్యక్తం చేసారు. తన తండ్రి బడి రామకృష్ణయ్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో పంచాయతీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ...పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం వెనక స్థానిక ప్రజాప్రతినిధి హస్తం ఉందన్నారు.

# అయోమయంలో వెంకటగిరి తెలుగు తమ్ముళ్ళు...!

### : ముగ్గురూ తమకే టిక్కెట్ అంటూ ప్రచారాలు







( ప్రభాతవార్త - వెంకటగిరి )

ఎందరో రాజకీయ ఉద్ధండులకు నిలయమైన వెంకటగిరి నియోజకవర్గంలో అధికార వైకాపా తన అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించగా, ప్రతిపక్ష తెలుగుదేశం తమ అభ్యర్థి ఎవరో ఇప్పటిదాకా తేల్చకపోవ డంతో తెలుగు తమ్ముళ్ళు అయోమయంలో వున్నారు. ఇటీవల తెలుగు దేశం, జనసేనలు ఉమ్మడిగా ప్రకటించిన తొలి జాబితాలో వెంకటగిరి అభ్యర్థిని తేల్చకపోవడంతో టిక్కెట్ రేసులో పోటీపడుతున్న ముగ్గురిలో టిక్కెట్ ఎవరిని వరిస్తుందో తెలియక తెలుగు తమ్ముళ్ళు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ముగ్గురూ హేమాహేమీలే కావడంతో వారి వారి అనుచరులు తమ నేతకే టిక్కెట్ వస్తుందన్న ధీమాలో వున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి వున్నారు. ఆయన వైకాపాలో ఎమ్మెల్యేగా విజయం సాధించి దాదాపు ఏడాది క్రితం ఆ పార్టీ అధిష్టానంపై తిరుగుబావుటా ఎగురవేయడంతో ఆయన స్థానంలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని వైకాపా అధిష్టానంవెంకటగిరి ఇన్‌చార్జిగా నియమించింది. అప్పటినుంచి ఆనంరామనారాయణరెడ్డి తన విమర్శలకు మరింత పదునుపెడుతూ తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో తనకే వెంకటగిరి టిక్కెట్ ఇవ్వాలని అయన తన మనోభీష్టాన్ని పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు వద్ద వివరించారు. అపార అనుభవం, తరతరాల కుటుంబ నేపథ్యం వున్న ఆనం రామనారాయణరెడ్డికి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోనూ మంచి అనుచరగణం, బంధుత్వా లున్నాయి. ఆయన సేవలను పార్టీ వినియోగించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనను వెంకటగిరిలోనే వుంచుతుందా లేక ఆత్మ కూరుకు పంపుతుందా అన్నది వేచి చూడాలి. ఇక వెంకట గిరి నుంచి రెండు పర్యాయాలువిజయం సాధించిన కురుగుండ్ల రామకృష్ణ 2019 ఎన్నికలలోనూ ఆ పార్టీ అభ్యర్థిగా ఆనంరామనారాయణరెడ్డి పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. టిక్కెట్ తనకే అని ఆయన తన అనుచరుల వద్ద ధీమా వ్యక్తం చేస్తున్నారు. రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన ఆనం, కురుగుండ్ల వర్గీయులు టిక్కెట్ తమకంటే తమకే అంటూ ఊళ్ళలో చెప్పుకుతిరుగు తున్నారు. ఇక పార్టీ బలహీనవర్గాలకు టిక్కెట్ కేటాయించే పక్షంలో తనకే టిక్కెట్ దక్కుతుందని బొలిగల మస్తాన్ యాదవ్ కూడా ధీమాతో వున్నారు. ఆయన ఇప్పటికే పలు స్వచ్ఛంధ కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో తనకంటూ ఒక వర్గాన్ని తయారుచేసు కున్నారు. ఈ నేపథ్యంలో ఈమూడు ముక్కలాటకు తెలుగుదేశం అధినేత చంద్ర బాబునాయుడు ఎప్పుడు ముగింపు పలికి అభ్యర్థిని ప్రకటిస్తారో వేచి చూడాలి.